# స్పందించండి... సంధించండి..

మీలో సామాజిక స్పృహ ఉందా...? మీకు కనిపిస్తున్న సమస్యలను పరిష్కరించాలని భావిస్తున్నారా.? వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని అనుకుంటున్నారా...? అయితే మీకు, అధికారులకు మధ్య వారధిగా నిలుస్తుంది 'ఈనాడు'. ఇందుకు మీరు చేయాల్సిందల్లా ఒక్కటే. సమస్యకు సంబంధించిన ఫొటోను వాట్సాప్ ద్వారా పంపించడమే. ఫొటోతో పాటు పరిస్థితిని క్లుప్తంగా వివరించాలి. మీ పేరు, మీప్రాంతం వివరాలు పేర్కొనాలి.

**-న్యూస్‌టుడే, రాజాం**

**పంపాల్సిన నంబర్లు**

- **రాజాం, రేగిడి : 9440842259**
- **వంగర : 8790408199**
- **సంతకవిటి : 9494585981**



## చెత్త తొలగించాలి

**సమస్య :** మండల పరిధి బంగారువలస ప్రాథమిక పాఠశాల సమీపంలో చెత్త పేరుకుపోయింది. వెంటనే తొలగించి పరిసరాలు శుభ్రం చేయాలి.

**- పంపినవారు: ఓ యువకుడు, బంగారువలస**

**పరిష్కారం :** పాఠశాల సమీపంలో పేరుకుపోయిన పరిసరాలను శుభ్రం చేయిస్తా.

**ఎం.ధనుంజయ్ పంచాయతీ కార్యదర్శి, బంగారువలస,వంగర**

## తాగునీటి బోరు నిరుపయోగం

**సమస్య :** మండల పరిధి మద్దివలస పంచాయతీ కార్యాలయం దగ్గర తాగునీటి బోరు మరమ్మతులకు చేరింది. వెంటనే బాగుచేసి వినియోగంలోకి తీసుకురావాలి.

**పంపినవారు: గ్రామానికి చెందిన వ్యక్తి, మద్దివలస**

**పరిష్కారం :** మరమ్మతులకు చేరిన తాగునీటి బోరును బాగుచేసి వినియోగంలోకి తెచ్చేందుకు కృషి చేస్తా.

**ఉత్తరావిల్లి పార్వతి , సర్పంచి, మద్దివలస**







## గుంతలు పూడ్చరూ..

**సమస్య :** మండల కేంద్రం వంగర మండల పరిషత్ కార్యాలయం వద్ద గుంతలు ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. పాములకు నిలయంగా మారుతున్నాయి. ఇటుగా వెళ్లే వృద్ధులు , పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారు.

**పంపినవారు : గ్రామానికి చెందిన ఓ వ్యక్తి, వంగర**

**పరిష్కారం :** మండల పరిషత్ కార్యాలయం వద్ద గుంతలను పూడ్చేందుకు చర్యలు తీసుకుంటా.

**డి.వి.రామారావు ఎంపీడీవో, వంగర**

## పారిశుద్ధ్య పనులు చేపట్టారు



సంతకవిటి గ్రామీణం, న్యూస్‌టుడే :మండల పరిధి సురవరం గ్రామంలో అపారిశుద్ధ్య పరిస్థితిపై జనవరి2న దుర్వాసన వస్తోంది అనే అంశంపై కథనం వచ్చింది. దీనికి స్పందించిన గంట అనురాధ పారిశుద్ధ్య పనులు చేపట్టారు. సర్పంచి ఆధ్వర్యంలో రూ.15 వేలు ఖర్చు చేసి ఈ పనులు చేపట్టారు.

## చెత్తకుప్పలు తీయండి

**సమస్య :** అప్పలఅగ్రహారం రహదారిపై చెత్త కుప్పలు నిల్వ ఉండడంతో దుర్వాసన భరించలేకపోతున్నాం. వాహనదారులకు ఇబ్బందిగా ఉంది. అధికారులు చర్యలు తీసుకోవాలి.



**పంపినవారు : అప్పారావు, గ్రామస్థుడు**

**పరిష్కారం :** రహదారిపై ఉన్న చెత్త నిల్వలను తీయిస్తాం.

**వేణుగోపాలనాయుడు, ఎంపీడీవో, సంతకవిటి గ్రామీణం**

## మరమ్మతులకు చేరిన బోరు

**సమస్య :** మూడు నెలలుగా తాగునీటి బోరు మరమ్మతులకు చేరింది. వెంటనే బాగు చేసేందుకు చర్యలు చేపట్టాలి.



**పంపినవారు : రమణమ్మ**

**పరిష్కారం :** బోరు మరమ్మతులకు చర్యలు చేపడతాం.

**జగన్మోహనరావు, ఆర్.డబ్ల్యు.ఎస్, జె.ఇ., సంతకవిటి**

## మురుగు నిల్వ ఉంటోంది

**సమస్య :** జావాం గ్రామంలో కాలువలు శిథిలం అవ్వడంతో మురుగు నీరు నిల్వ ఉంటోంది. వెంటనే పారిశుద్ధ్య పనులు చేపట్టాలి.



**పంపినవారు : రమణ ,జావాం**

**పరిష్కారం :** గ్రామంలో మురుగు కాలువల నిర్మాణం చేపట్టేందుకుప్రతిపాదనలు పంపించాం. వాడుక నీటిని తగ్గించేందుకు గ్రామస్థులు సహకరించాలి.

**కర్నేన రామకృష్ణంనాయుడు, సర్పంచి జావాం, సంతకవిటి గ్రామీణం**